

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 4 పేజీలు



## సీఎం రేవంత్.....
# నీ పాలనపై చర్చించేది ఏముంది...
### - కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**సూర్య బోధన్**

తమ 14 నెలల పాలనపై చర్చిద్దామని సీఎం రేవంత్ సవాళ్లు విసిరే బదులు తన చుట్టూ ఉన్న ఉద్యోగులను అడిగితే పాలన ఎలా సాగుతుందో... హామీలు ఏ మేరకు అమలయ్యాయో చెబుతారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణం లోని రమాకాంత్ ఫంక్షన్ హాలులో శనివారం పట్టభద్రులతో కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య నంతరం ఉపాధ్యాయుల సమస్యలను వినిపించేందుకు ఏర్పడిన శాసన మండలి ప్రాధాన్యత 2014 నుంచికేసీఆర్‌సీఎంఅయినతరువాతతగ్గిందన్నారు. ఉపాధ్యాయులపై సమస్యలపై మాట్లాడేవారు లేకుండా పోయారు. మీ గుండె చప్పుడు వినిపించే వ్యక్తి మండలికి వెళ్లాలని, ఉపాధ్యా యులు ఆ దిశగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. బీజేపీ మాత్రమే ఉపాధ్యా య నియోకవర్గం నుంచి పోటీ చేస్తోందని తెలిపారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని విస్మరించిందని, ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, నిరుద్యోగ భృతి ఏమయ్యాయని ప్రశ్నించారు. పోరాటాలు, త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో ఇక్కడి ప్రజలు, అమరవీరుల ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



తెలంగా ణను రక్షించుకోవాల్సి అవరసం ఉందని, కేసీఆర్ పోయి రేవంత్ వస్తే మార్పు కాదని, మంచి ప్రభుత్వం వస్తేనే మార్పు సాధ్యమన్నారు. తెలంగాణలో డబల్ ఇంజిన్ సర్కార్ రావాలన్నారు.

# పసుపు క్వింటాలుకు 12వేల మద్దతు ధర ఇవ్వాలి
### - లేకుంటే కలెక్టరేట్ ముట్టడి - ఎమ్మెల్సీ కవిత



**సూర్య మోపాల్**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పసుపు పంట క్వింటాలుకు రూ.12 వేల మద్దతు ధర ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. లేకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అమె పర్యటించారు. పసుపు రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు క్వింటాలుకు రూ.8 వేల నుంచి రూ.10 వేల ధర మాత్రమే చెల్లెస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల మద్దతు ధర ఇవ్వాలని , లేదంటే మిగతా డబ్బులు బోనస్ రూపంలో అందించాలని డిమాండ్ చేశారు. దళారులు, అధికారులు, పాలకవర్గం సిండికేట్ కేట్‌గా మారి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఒకటేనన్నారు. తెలంగాణకు రావలసిన నీళ్లు ఏపీకి వెళ్తున్నాయని ఆరోపించారు.తన విషయంలో సుప్రీం కోర్టు చివాట్లు పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి వ్యక్తి గత విమర్శలు చేయడం అయన విజ్ఞతకే వదిలివెస్తున్నాని చేప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నీతుకిరణ్, నూడా మాజీ చేర్మెన్ ప్రభాకర్, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అవగాహన ఉన్న వారికి అవకాశం ఇవ్వండి
### - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలిని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో, పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో ములాకత్ అయ్యారు. పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించారు.భోదన్ పట్టణంలో పలు విద్యాసంస్థలను సందర్శించి పట్టభద్రులను కలిసి ఓట్లును అభ్యర్థించారు. నిజమాబాద్‌లోని హొటల్‌లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడు. సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉన్నది. ఎవరికి స్పష్టత ఉన్నది అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండి.మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. (మిగతా 2లో)

## నమ్మకంలేని కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కరువు..
# బిజెపి అభ్యర్థులకు పట్టం కట్టాలి
### - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జోరందుకున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉద్యోగుల సమస్యల పట్ల పోరాడే బిజెపి పార్టీ అభ్యర్థులకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు ఎన్నికలలలో అభ్యర్థులకు పట్టం కట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బృందావన్ ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు నమ్మకం పోయిందనిఅన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థుల కరువయ్యారని ఎద్దేవా చేశారు. అనునిత్యం ప్రజల్లో ఉండి పోరాడే బిజెపి అభ్యర్థులకు భారీ మెజార్టీతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు మొదటి నెల జీతాలు వస్తున్నాయంటే బీజేపీ పార్టీ పోరాట ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. పట్టభద్రులు సమస్యలపై పోరాడేది బిజెపి పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ (మిగతా 2లో)



# నమ్మకంలేని కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కరువు.. - బిజెపి అభ్యర్థులకు పట్టం కట్టాలి

(మొదటి పేజి తరువాయి)

పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయనఏద్దేవ చేశారు. ఓటమి ఖాయం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటుకు 7000 నుంచి పదివేల రూపాయలు పంచడానికి రంగం సిద్ధం చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రతి సర్వేలో బిజెపి అభ్యర్థులు ముందంజలో ఉన్నట్లు తేలడంతో కాంగ్రెస్ అభ్యర్థులు అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని ఆయన అన్నారు. మేధావులైన పట్టభద్రులు ఉద్యోగులు డబ్బులకు అమ్ముడుపోరని డబ్బులు తీసుకున్న ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసునని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీఅభ్యర్థులకు ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదని ఎవరి దారిన వారు అభ్యర్థులను గెలిపించడంలో విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజలలో లేరని గుర్తు చేశారు. అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడి జైలు పాలుకు కేసులను ఎదుర్కొంటున్న బిజెపి కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్సీలను గెలిపించి మరింత ఉత్సాహాన్ని నింపాలని ఆయన



పిలుపునిచ్చారు తనపై 109 కేసులు ఉన్నాయని ప్రతి బిజెపి కార్యకర్తలకు నాయకులపై గత కెసిఆర్ ప్రభుత్వం పోలీసులు కేసులను పెట్టి జైలు పాలు చేసిన ఘనత ఉందన్నారు టీచర్స్ పట్టభద్రులు బిజెపి పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీని ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. మరోసారి ప్రజలు మోసం చేయడానికి మరోసారి ప్రజలను మోసం చేయడానికి మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ నాయకులు మీ ముందుకు వస్తున్నారని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. కుల గణన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులతడకగా చేపట్టిందని ఆరోపించారు కామారెడ్డి ప్రజలు చాలా తెలివైన వారిని ఇద్దరు ముఖ్యమంత్రులను ఊడగొట్టిన ఘనత కామరెడ్డి ప్రజలకు దక్కుతుందని అన్నారు. రమణారెడ్డిని గెలిపించిన విధానంతోనే ఈ ఎన్నికలలో కూడా అదే స్ఫూర్తిని చాటాలని అన్నారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...కామారెడ్డి నియోజకవర్గంలోని పట్టభద్రులు టీచర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి కోరారు. అభ్యర్థి అంజిరెడ్డిని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని మల్కా కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటర మణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాజీ ఎంపీ బీబీ పాటిల్,మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు పైడిఎల్లారెడ్డి బాణాల లక్ష్మారెడ్డి అరుణతార మురళీధర్ గౌడ్ జిల్లా బిజెపి కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు విపుల్ జైన్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కుంట లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా అధికారులు ఏర్పాట్లను సక్రమంగా చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పరంగా చేపట్టే సౌకర్యాలను ముందస్తు ఏర్పాట్లతో సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ప్రారంభం సందర్భంగా త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని



తెలిపారు. ప్రతీ సంవత్సరం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. రంజాన్ పండగ నేపథ్యంలో అదనంగా అవసరాల మేరకు పాల సరఫరాల అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వంటగ్యాస్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కెర అదనపు కోటా సరఫరా చేయాలని పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలోని మసీదుల వద్ద శాంతి భద్రతలను పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందనీ తెలిపారు. పండుగ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. సుహృత్ భావంతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ, తెల్లవారు జామున ప్రార్థన సమయానికి ముందే నీటి సరఫరా చేయాలనీ కోరారు. మసీదుల వద్ద షేడ్ నెట్ లను, వీడిలైట్ లను ఏర్పాటుచేయాలని కోరారు. పండుగ సామానులు కొనుగోలుకు రాత్రి వేళల్లో దుకాణాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దేవేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం

**సూర్య ఎల్లారెడ్డి**



మదన్ మోహన్ ఆదేశాలతొ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రుద్రారం గ్రామంలో శనివారం పలువురు పట్టభద్రుల ఓటర్ల గడపగడపకు తిరుగుతూ (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి (ఆల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యతగా మీ ఓటు వేయాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి విద్యావేత్త, ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందించిన నరేందర్ రెడ్డినీ ప్రోత్సహించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారువీరితో పాటు ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు గాండ్ల నవీన్, రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మారెడ్డి, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ సత్యం, ఆల్మాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దత్తు, మాజీ వార్డు మెంబర్ రవీందర్ రెడ్డి , సాయిలు, భాగేష్, రాము తదితరులు ఉన్నారు...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి - సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. సిపిఐ ఏఐఎస్ఎఫ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టబద్రుల ఎన్నికలలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి. మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్. పట్టబద్రుల అభ్యర్థి ఆయనకు భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ నిర్వహిస్తున్నందున పట్టభద్రులు పొందిన వారు ఆయన అనేక విద్య సమస్యలు సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నరేందర్ రెడ్డిని కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అఖిల భారత విద్యార్థి సమైక్యAISFపూర్తిగా మద్దతివ్వడం జరుగుతుంది. అందులో భాగంగా విద్యారంగంపై అనుభవం ఉన్న నరేందర్ రెడ్డి గారిని గెలిపించాలని పట్టబద్రులు ఆలోచించి నరేందర్ రెడ్డి గారికి భారీ మెజార్టీతో ఒకటో నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఏ ఐ ఎస్ ఎఫ్ భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ పట్టబద్రులకు తెలియపరుస్తాను. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహా కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ నిఖిల్ సంపత్ జస్వంత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సమస్యలపై అవగాహన ఉన్న వారికి అవకాశం ఇవ్వండి

(మొదటి పేజి తరువాయి)



నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల మంది స్టూడెంట్స్‌తోఅనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా నాకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వండి. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు, పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించండి. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నాను. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాట మరిచే వ్యక్తి కాదు, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదు. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించండి. మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించండి. ఈ సందర్భంగా పలు సంఘాలు, వాకర్స్ అసోసియేషన్స్, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, పట్టభద్రులు హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.ఈ కార్యక్రమం లో నిజామాబాద్, బోధన్ స్థానిక పట్టభద్రులు, విద్యార్థులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది సకాలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గం ఏం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని ఎన్నికల మెటీరియల్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసిడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది సకాలంలో ఎన్నికల సామాగ్రి తీసుకునేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, ఎన్నికల సామాగ్రి సేకరించి పరిశీలించుకోవాలి తెలిపారు. ఎన్నికల విధులకు హాజరుకాని సిబ్బంది పై ఎన్నికల నియమావళి మేరకు సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఏమైనా సందేహాలు, సమస్యలు, ఇబ్బందులూ ఉంటే శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు . ఈ శిక్షణ సమయంలో బ్యాలెట్ బాక్స్ సీలింగ్ ప్రక్రియ ప్రాక్టికల్ గా నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పై మాస్టర్ శిక్షకులు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం (24-2-2025) నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న వచ్చే సోమవారం (24-2-2025) నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండల ఎన్నికల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల విజ్ఞాపనలు తీసుకోవడానికి కలెక్టరేట్ లోని రూం నెంబర్ 25 లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల దరఖాస్తులు హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చని తెలిపారు.

# విద్యార్థులకు టీ సాట్ ద్వారా పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై అవగాహనా కార్యక్రమం

**సూర్య బాల్కొండ**

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలాంటి ఒత్తిడి చెందకుండా, ఉపాధ్యాయుల మార్గదర్శకాన్ని అనుసరించి, ధైర్యంగా పరీక్షలను ఎలా ఎదుర్కొవాలని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్ జే డీ) సత్యనారాయణ రెడ్డి కోరారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ సాట్ ద్వారా విద్యార్థులు వీక్షించుటకు అన్నీ ఏర్పాట్లు చేసామని,అలాగే మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ విద్యార్థులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా టీ శాట్ టీ-సాట్ ఛానల్ ద్వారా విద్యాశాఖ సెక్రటరీ



యోగితా రానా విద్యార్థులకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ఆర్ జే డీ మాట్లాడారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు విషయ నిపుణులు ఆయా విషయాలలో సబ్జెక్టులలో మార్కులు ఎలా సాధించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.పది సిలబస్ పూర్తయినందున ఇకపై సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆర్ జే డీ సత్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ప్రిపరేటరీ పరీక్షలలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా,ఆనందంగా రాయాలని కోరారు. సెక్రటరీ సూచనలను ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలని, ఇది వారిని విజయ పథంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. క్రమ శిక్షణతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచిం చారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు,సంబంధిత సబ్జెక్ట్ టీచర్స్,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని మోతే,పోల్కంపేట్, లింగంపేట్,ఐలాపూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం వుట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం ఉధృత చేయాలని పిలుపు మేరకు మోతే గ్రామంలోని మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఐలాపూర్ గ్రామంలో టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫియొద్దిన్,పోల్కంపేట్ గ్రామంలో మండల కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు భాస్కర్ గౌడ్ లు,బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహించి



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్ట భద్రులు,ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే యువకులకు 55 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని వారికి వివరించారు.మరెన్నో సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,వంజరి ఎల్లమయ్య,ప్రసాద్ గౌడ్, నగేష్,శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి,మోతే గ్రామ అధ్యక్షుడు శంకర్ రావ్,ఏలేటి రాజు, ఐలాపూర్ విడిసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు వెంకట గౌడ్, దూరిశెట్టి అశోక్,కౌద రవి,దుర్గారెడ్డి,పోచయ్య, సంగయ్య,పరంధాములు,కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు మనిగిరి నాగరాజు,పోల్కంపేట గ్రామ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్,తలారి సాయిబాబా,తలారి శ్రీనివాస్,మాసుల శివయ్య, సూరంపల్లి యాదగిరి,మాసుల కృష్ణమూర్తి,కీసరి అజయ్,లంబడి బద్రు,గూని ఎల్లేశం,బాను పాల్గొన్నారు.

# సెమినార్‌కు హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ బిక్నూర్ లో రెండు రోజుల జాతీయ సెమినార్ కు (నేషనల్ సెమినార్) కి కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ, సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సెమినార్‌లో ముఖ్యంగా సోషల్ వర్కర్స్ స్వయం ఉపాధి పొందుతూ సమాజంలోని యువతను స్వయం ఉపాధి వైపు ఏ విధంగా తీసుకెళ్లాలో తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చినటువంటి వక్తలు విద్యార్థులకు ఇతబోధ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సెమినార్



జీవితంలో స్వయం ఉపాధితో ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చు, సమాజంలో ఉన్న యువతకు ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చు మొదలైన విషయాలు ఎన్నో నేర్చుకున్నామని సోషల్ వర్క్ కోర్సు పూర్తయిన వెంటనే మేము స్వయం ఉపాధి వైపు వెళ్తామని విద్యా ర్థులు తెలిపారు. సెమినార్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కళాశాలలో కూడా సెమినార్ ఏర్పాటు దిశగా ఆలోచించాలని కావలసిన తోడ్పాటు అందిస్తానని విద్యార్థులను సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగ అధిపతి డాక్టర్.జి. శ్రీనివాసరావు, సోషల్ వర్క్ లెక్చరర్స్ డాక్టర్. జి. రమేష్, డాక్టర్. పి బి. సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికీ మద్దతుగా ప్రచారం

**సూర్య మాక్లూర్**



ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాక్లూర్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, విండో చైర్మెన్ అశోక్,మండల యూత్ అధ్యక్షుడు వినోద్,కలిం పాషా,మధు కిరణ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా తహశీల్దార్ కు పిర్యాదు

**సూర్య మాక్లూర్**




మండలంలోని మాణిక్ భండారు గ్రామ శివారులో గల సర్వే నంబర్ 61 లో భూమి కబ్జాకు గురైందని మాక్లూర్ తహశీల్దార్ శేఖర్ కు పిర్యాదు చేశారు.సర్వే నంబరు 61 లో కొంత భూమి నేషనల్ హైవేకు పొగ కొంత మిగిలిన భూమిని, తప్పుడు పత్రాలు సృష్టించి పానుగంటి గంగారెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసి ప్రికాస్ట్‌ను ఢీ 68 నిజాంసాగర్ కాల్వకు అనుకొని కబ్జా చేసినందున పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాయ్ సింగ్,గ్రామ శాఖ అధ్యక్షుడు వినోద్, మాజీ కో ఆప్షన్ మెంబర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చెయ్యాలి

**-సోమలింగ శివాచార్య మహారాజ్**

**సూర్య చ్కుంద**

ఈ నెల 26,27,28 తేదీలలో జరిగే మహా శివరాత్రి ఉత్సవ వేడుకలను విజయవంతం చెయ్యాలని బిచ్కుంద శ్రీ సద్గురు బండాయప్ప స్వామి మఠ సంస్థాన్ పీఠాధిపతి శ్రీ శ్రీ సోమలింగ శివచార్య మహా స్వామీజీ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలియ చేశారు.జుక్కల్ నియోజకవర్గ ప్రజలు మరియు పుర ప్రముఖులు, వ్యాపారావేత్తలు అందరు కలిసి ఘనంగా శివరాత్రి ఉత్సవ వేడుకలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని, జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. శనివారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండల నోడల్ అధికారి శ్రీనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న దేవి, ఉపాధ్యాయులు వేణు శర్మ విద్యార్థులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం ఖాయం

**సూర్య- బిక్కనూర్**



ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టవద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బస్వాపూర్ లో శనివారం పట్టభద్రుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓ బి సి మండల అధ్యక్షుడు తిరుమల్ స్వామి, పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములు, యూత్ నాయకుడు తుడుం జీవన్ పార్టీ నాయకులున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్‌లో మార్చ్ ఒకటో తేదీ నుండి నిర్వహించనున్న తిప్పాపూర్ క్రికెట్ లీగ్ టోర్నమెంటును క్రీడాకారులు విజయవంతం చేయాలని, టోర్నమెంట్ నిర్వాహకులు బర్కం రాములు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ తొలిసారిగా గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భరత్ రాజ్, రజినీకాంత్,ప్రశాంత్, విలియమ్స్,మధు తదితరులున్నారు.

# ఇందిరమ్మ గృహా నిర్మాణలపై అవగాహన సదస్సు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు డిఈ సుభాష్ అవగాహన కల్పించారు.ఆయన శనివారం మండల అభివృద్ధి అధికారి నరేష్ తో ఎల్లారం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మధ్యవర్తులను ఆశ్రయించ వద్దన్నారు.ఇండ్లు మంజూరైన లబ్దిదారులు అధికారుల సూచనలతో ప్రభుత్వం ఇచ్చిన ప్లాన్ ప్రకారం ఇల్లు కట్టుకుంటే బేస్మిట్, లెంటల్ లెవెల్,స్లాబ్ స్టేజీల ప్రకారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయని పేర్కొన్నారు. గతంలో ఎల్మీనేటర్స్ ఫోటో క్యాప్చర్ చేసిన ప్రాంతంలోనే లబ్ధిదారు ఇల్లు కట్టుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాసుబ్, ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

